www.eenadupratibha.net

# RAILWAY RECRUITMENT BOARD

## GROUP – D

### MODEL PAPER

**No. of Questions: 100** **Maximum Marks: 100** **Time: 90 minutes.**

**1.** A : B = 5 : 6, A : B : C = 35 : 42 : 24 అయితే B : C లో ఉన్న పూర్వ, ఉత్తర పదాల మొత్తం ఎంత?

1) 6 2) 7 3) 11 4) 13

**2.** రెండు సంఖ్యల లబ్ధం 864, ఆ సంఖ్యల గ.సా.భా. 12 అయితే క.సా.గు. ఎంత?

1) 38 2) 56 3) 72 4) 105

**3.** ఒక స్తూపం వ్యాసార్ధం 10% ఎత్తు 20% పెంచితే ఘనపరిమాణంలో మార్పు శాతం?

1) 21% 2) 31% 3) 45.2% 4) 58.4%

**4.** 1 నుంచి 200 వరకు ఉన్న బేసి సంయుక్త సంఖ్యలు ఎన్ని?

1) 99 2) 56 3) 54 4) ఏదీకాదు

**5.** ఒక లంబకోణ త్రిభుజం రెండు భుజాలు 8 సెం.మీ., 6 సెం.మీ. అయితే కిందివాటిలో మూడో భుజం ఏది?

1) 10 2) 5 3) 7 4) 9

**6.** A ఒక పనిని 8 రోజులు చేస్తాడు. B అదే పనిని 12 రోజులు చేస్తాడు. మొదటి రోజు A తో ప్రారంభమై, మరుసటి రోజు B మాత్రమే చేసి అలా రోజు విడిచి రోజు పనిచేస్తే ఎన్ని రోజుల్లో పని పూర్తవుతుంది?

1) $8\frac{1}{2}$ 2) $9\frac{1}{2}$ 3) $9\frac{2}{3}$ 4) $8\frac{2}{3}$

**7.** $\sqrt{5\sqrt{5\sqrt{5\sqrt{5\sqrt{5}}}}} = ?$

1) $5^{\frac{24}{25}}$ 2) $5^{\frac{15}{16}}$ 3) $5^{\frac{31}{32}}$ 4) $5^{\frac{63}{64}}$

**8.** రెండు సంఖ్యల క.సా.గు. 2703 అయితే ఆ సంఖ్యల మొత్తం?

1) 84 2) 94 3) 104 4) 124

**9.** ఎంత అసలుపై సంవత్సరానికి 20% వడ్డీరేటు చొప్పున 2 సంవత్సరాల 3 నెలలు కాలానికి చక్రవడ్డీ, బారువడ్డీ మధ్య తేడా రూ. 1240 అవుతుంది?

1) రూ. 1,000 2) రూ. 15,000 3) రూ. 20,000 4) రూ. 25,000

**10.** కొంత సొమ్ము బారువడ్డీ రేటుతో సంవత్సర కాలంలో రెట్టింపు అవుతుంది. అదే సొమ్ము అంతే బారువడ్డీ రేటుతో ఎన్ని సంవత్సరాల కాలంలో $5\frac{1}{2}$ రెట్లు అవుతుంది?

1) 2 సం. $4\frac{1}{2}$ నెలలు 2) 6 సం. 6 నెలలు

3) 10 సం. $1\frac{1}{2}$ నెలలు 4) 18 సంవత్సరాలు

**11.** 232 × 476 × 570 × 380 × 285 × 2864 లబ్ధంలో చివరకు ఎన్ని '0'లు ఉన్నాయి?

1) 2 2) 3 3) 4 4) 5

www.eenadupratibha.net

**12.** $2 = x + \cfrac{1}{1 + \cfrac{1}{3 + \cfrac{1}{4}}}$ అయితే x విలువ?

1) $\frac{21}{17}$ 2) $\frac{17}{21}$ 3) $\frac{4}{7}$ 4) ఏదీకాదు

**13.** ఎంత అసలుపై 3 సంవత్సరాల కాలానికి 5% వడ్డీరేటు చొప్పున రూ. 6,305 చక్రవడ్డీ వస్తుంది?

1) రూ. 20,000 2) రూ. 30,000 3) రూ. 40,000 4) రూ. 50,000

**14.** సోదరుడి వయసు 12 సంవత్సరాలు ఉన్నప్పుడు సోదరి వయసు అందులో సగం. అయితే సోదరుడి వయసు 30 సంవత్సరాలు అయితే సోదరి వయసు ఎన్ని సంవత్సరాలు?

1) 15 2) 12 3) 24 4) 29

**15.** 88% of 370 + 24% of 210 – x = 118 అయితే x విలువ?

1) 528 2) 258 3) 510 4) 110

**16.** ఒక వ్యక్తి 85 కి.మీ. దూరాన్ని 11 గంటల్లో ప్రయాణించాలి. అతడు కొంత దూరాన్ని కాలినడకన 5 km/h వేగంతో, మిగిలిన దూరాన్ని 15 km/h వేగంతో ప్రయాణించాడు. అయితే కాలి నడకన ప్రయాణించిన దూరం?

1) 21 కి.మీ. 2) $61\frac{9}{11}$ కి.మీ. 3) $34\frac{9}{11}$ కి.మీ. 4) ఏదీకాదు

**17.** బంగారం నీటి కంటే 19 రెట్లు బరువైంది. రాగి కంటే 9 రెట్లు బరువైంది. ఈ రెండింటిని ఏ నిష్పత్తిలో కలిపితే మిశ్రమం 13 రెట్లు బరువైందిగా కనిపిస్తుంది?

1) 2 : 1 2) 3 : 1 3) 4 : 1 4) 5 : 1

**18.** $\frac{1}{6} + \frac{1}{12} + \frac{1}{20} + \frac{1}{30} + \frac{1}{42} + \frac{1}{56} + \frac{1}{72} + \frac{1}{90} + \frac{1}{110} + \frac{1}{132} + \frac{1}{156} +$ విలువ?

1) $\frac{11}{26}$ 2) $\frac{11}{13}$ 3) $\frac{12}{13}$ 4) ఏదీకాదు

**19.** రెండు సంఖ్యల మొత్తం 528. వాటి గ.సా.భా. 33 అయితే ఇచ్చిన విలువకి సరిపోయే సంఖ్యల జతలు ఎన్ని?

1) 3 2) 4 3) 5 4) 6

**20.** ఒక భిన్నంలో లవాన్ని 15% పెంచి, హారాన్ని 8% తగ్గిస్తే దాని విలువ $\frac{15}{16}$ అయితే మొదట ఉన్న భిన్నం ఎంత?

1) $\frac{4}{3}$ 2) $\frac{3}{4}$ 3) $\frac{5}{6}$ 4) $\frac{6}{5}$

**21.** ఒక కోడ్ భాషలో 'SOLID' ని WPSLPIMFHA గా రాస్తే 'ATEXXQIBVO' అనే కోడ్ దేన్ని సూచిస్తుంది?

1) WATER 2) WAGER 3) EAGER 4) WAFER

**22.** ఒక కోడ్ భాషలో 'DUST'ను 'AIR' అని, 'AIR'ను 'FIRE' అని, 'FIRE'ను 'WATER' అని, 'WATER'ను 'COLOUR' అని, 'COLOUR'ను 'RAIN' అని, 'RAIN'ను 'DUST' అని అంటే చేపలు నివసించే ప్రదేశం?

1) DUST 2) WATER 3) COLOUR 4) FIRE

**23.** శంకర్ ఉత్తర దిశగా 40 మీటర్లు వెళ్లి, ఎడమ వైపు తిరిగి 20 మీటర్లు నడిచాడు. తర్వాత మళ్లీ ఎడమవైపు తిరిగి 40 మీటర్లు నడిచాడు. అతడు బయలు దేరిన బిందువు నుంచి దూరం, దిశలు వరుసగా?

1) 20 మీ., తూర్పు 2) 20 మీ., ఉత్తరం 3) 20 మీ., పడమర 4) 100 మీ., దక్షిణం

**24.** A అనే వ్యక్తి తూర్పు ముఖంగా కూర్చున్నాడు. A కుడి వైపు $270^{\circ}$ తిరిగి, తర్వాత $180^{\circ}$ ఎడమ వైపు తిరిగితే ఇప్పుడు A కు ఎదురుగా ఉన్న దిక్కు?

1) తూర్పు 2) పడమర 3) ఉత్తరం 4) దక్షిణం

**25.** ఒక కుటుంబంలో A, B, C, D, E, F అనే ఆరుగురు సభ్యులున్నారు. F కు C సోదరి. E భర్తకు B సోదరుడు. D A కి తండ్రి, F కు తాత. సమూహంలో ఇద్దరు తండ్రులు, ముగ్గురు సోదరులు, ఒక తల్లి, ఒక సోదరి ఉన్నారు. కింది సమూహాల్లో సోదరుల సమూహం ఏది?

1) ABF 2) ABC 3) ABD 4) BFC

**26.** ఒక పురుషుడిని పరిచయం చేస్తూ ఒక స్త్రీ 'అతడి భార్య, మా తండ్రికి ఏకైక కుమార్తె' అని చెప్పింది. అయితే ఆ స్త్రీకి, ఆ పురుషుడు ఏమవుతాడు?

1) సోదరుడు 2) మామ 3) మేనమామ 4) భర్త

**27.** UNDERTAKING అనే పదంలోని అక్షరాలను డిక్షనరీ ఆర్డర్‌లో అమర్చగా ఏర్పడే పదంలోని మధ్య అక్షరం ఏమవుతుంది?

1) G 2) I 3) K 4) N

**28.** కింది సంఖ్యాశ్రేణిలో తదుపరి సంఖ్యను కనుక్కోండి. 1, 4, 9, 16, 25

1) 35 2) 36 3) 48 4) 49

**29.** ఇచ్చిన సంఖ్యాశ్రేణిలో ఒక సంఖ్య తప్పుగా ఉంది. దాన్ని దిగువ ఇచ్చిన 4 జవాబుల్లో గుర్తించండి.

7, 28, 63, 124, 215, 342, 511

1) 7 2) 28 3) 124 4) 215

**30.** b_abbc_bbca_bca_b_ab

1) acaa 2) acba 3) cabc 4) bbcad

**31.** కింది అక్షర అమరికలో తర్వాత వచ్చే పదం?

YEB, WPD, UHG, SKI, .........?

1) QGL 2) QOL 3) TOL 4) QWL

**32.** మానవుడు : జైలు :: జంతువు : ?

1) అడవి 2) ఇల్లు 3) సర్కస్ 4) బోను

**33.** సమూహానికి చెందని దాన్ని గుర్తించండి.

1) సంతోషం 2) నవ్వు 3) ఆనందం 4) ఉద్వేగం

**34.** ప్రశ్నార్థకం స్థానంలో ఉండాల్సిన సంఖ్య?

| | | |
|---|---|---|
| 5 | 4 | 100 |
| 8 | 2 | 128 |
| 4 | 6 | ? |

1) 84 2) 90 3) 96 4) 81

**35.** ఒకవేళ '−' అంటే భాగహారం, '+' అంటే గుణకారం, '÷' అంటే తీసివేత, "×" అంటే కూడిక అయితే కిందివాటిలో సరైంది?

1) $36 - 12 + 5 \times 13 \div 9 = 21$ 2) $17 \times 5 \div 14 - 7 + 3 = 34$

3) $5 \times 7 \div 64 - 8 + 6 = 22$ 4) $40 - 4 \times 8 \div 5 + 2 = 8$

**36.** ఒక పరీక్షలో రాజు రంగడి కంటే ఎక్కువ మార్కులు సంపాదించాడు. కానీ శంకర్ కంటే తక్కువ మార్కులు పొందాడు. సుభాష్, శంకర్ కంటే ఎక్కువ మార్కులు సంపాదించాడు. కానీ తిరుపతి కంటే తక్కువ మార్కులు పొందాడు. అయితే తక్కువ మార్కులు పొందిన వ్యక్తి ఎవరు?

1) రాజు 2) శంకర్ 3) రంగడు 4) తిరుపతి

**37.** A, B, C, D, E లు ఒక బల్లపై కూర్చున్నారు. B పక్కన A , D పక్కన C కూర్చున్నారు. D, E తో కూర్చోలేదు. E బల్లకు ఎడమ అంచున కూర్చున్నాడు. కుడివైపు నుంచి రెండో స్థానంలో C, B, E కుడి పక్కన A ఉండగా, A, C లు కలిసి కూర్చున్నారు. అప్పుడు A కి రెండు వైపుల ఉన్న వ్యక్తులు ఎవరు?

1) B, D 2) B, C 3) E, D 4) C, E

**38.** ప్రకటన: i) కొన్ని కొమ్మలు పుష్పాలు

ii) అన్ని పుష్పాలు ఆకులు

తీర్మానాలు: i) అన్ని కొమ్మలు ఆకులు

ii) అన్ని ఆకులు కొమ్మలు

iii) అన్ని పుష్పాలు కొమ్మలు

iv) కొన్ని ఆకులు కొమ్మలు

1) i మాత్రమే 2) i, iv మాత్రమే 3) ii, iv మాత్రమే 4) అన్నీ

**39.** 2003 సంవత్సరం క్యాలెండర్ కింది ఏ సంవత్సరం క్యాలండర్ ఒకేలా ఉంటాయి?

1) 2012 2) 2014 3) 2013 4) 2015

**40.** 7, 8 గంటల్లోపు ఎన్ని నిమిషాలకు, గడియారం లోని రెండు ముల్లులు కలుసుకుంటాయి. $90^\circ$, $180^\circ$ కోణాలు ఏర్పడతాయి?

1) $38\frac{2}{11}$ ని., $21\frac{9}{11}$ ని., $54\frac{6}{16}$ ని., $5\frac{5}{11}$ ని.

2) $35\frac{2}{11}$ ని., $20\frac{10}{11}$ ని., $54\frac{6}{11}$ ని., $5\frac{5}{11}$ ని.

3) $38\frac{2}{11}$ ని., $24\frac{4}{11}$ ని., $54\frac{6}{11}$ ని., $5\frac{5}{11}$ ని.

4) ఏదీకాదు

**41.** గ్రామీణ పేదల ఆదాయాన్ని రెండింతలు చేయాలనే లక్ష్యంతో ప్రపంచ బ్యాంకు సహకారంతో జోహార్ (JOHAR) పథకాన్ని 2017 నవంబరులో ఏ రాష్ట్రం ప్రవేశపెట్టింది?

1) ఛత్తీస్‌గఢ్ 2) ఉత్తరాంచల్ 3) ఝార్ఖండ్ 4) త్రిపుర

**42.** బ్లూ ఫ్లాగ్ (Blue flag) పేరిట 2017 నవంబరులో సంయుక్త వైమానిక విన్యాసాలను ఏ రెండు దేశాలు నిర్వహించాయి?

1) భారత్ – సింగపూర్ 2) భారత్ – మయన్మార్

3) భారత్ – ఇజ్రాయెల్ 4) భారత్ – నేపాల్

**43.** 2017 సంవత్సరానికి మదర్‌థెరిసా మెమోరియల్ అవార్డు పొందిన ప్రముఖ అంతర్జాతీయ సంస్థ?

1) ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2) అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ

3) యూఎన్‌హెచ్‌సీఆర్ (UNHCR) 4) IAEA

**44.** యుద్ధ విమానాన్ని నడిపిన తొలి భారతీయ మహిళగా ఇటీవల రికార్డులకెక్కింది?

1) భావనాకాంత్ 2) అవనీ చతుర్వేది 3) మోహనాసింగ్ 4) రితికాసింగ్

**45.** దేశంలో దిల్లీ తర్వాత ఉర్దూను రెండో అధికార భాషగా చేసిన రాష్ట్రం?

1) తమిళనాడు 2) కర్ణాటక 3) తెలంగాణ 4) ఉత్తర్ ప్రదేశ్

**46.** 2017 నవంబరులో తమిళనాడు, కేరళలోని దక్షిణ ప్రాంతాల్లో 'ఓఖి' తుపాను బీభత్సం సృష్టించింది. దీనికి 'ఓఖి' అనే పేరును ఏ దేశం సూచించింది?

1) మయన్మార్ 2) బంగ్లాదేశ్ 3) థాయ్‌లాండ్ 4) మలేసియా

**47.** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ పథకాలకు ప్రచారకర్తగా వ్యవహరించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు ఎవరు?

1) అక్షయ్ కుమార్ 2) రణ్‌వీర్ సింగ్ 3) ఆమీర్‌ఖాన్ 4) సల్మాన్‌ఖాన్

**48.** ఇటీవల కేంద్ర ప్రభుత్వం 'జాతీయ మైనార్టీల సంక్షేమ దినం'గా ఏ రోజును ప్రకటించింది?

1) డిసెంబరు 18 2) ఏప్రిల్ 17 3) డిసెంబరు 11 4) నవంబరు 11

**49.** రూపూర్ అణు విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని ఇటీవల ఏ దేశంలో ప్రారంభించారు?

1) నేపాల్ 2) శ్రీలంక 3) బంగ్లాదేశ్ 4) పాకిస్థాన్

**50.** భద్రతా మండలికి నోబెల్ శాంతి బహుమతి లభించిన సంవత్సరం?

1) 1961 2) 1965 3) 1988 4) 1977

**51.** ఆర్థిక, సామాజిక ప్రణాళికలు ఏ జాబితా పరిధిలోకి వస్తాయి?

1) కేంద్ర 2) రాష్ట్ర 3) ఉమ్మడి 4) ఏదీకాదు

**52.** 'ప్రిట్జ్‌కర్ ప్రైజ్'ను ఏ రంగంలో ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు మాత్రమే ప్రదానం చేస్తారు.?

1) జర్నలిజం 2) సామాజిక సేవారంగం

3) పబ్లిక్ సర్వీస్ 4) ఆర్కిటెక్చర్

**53.** ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయినట్లయితే దాన్ని ఎంత సమయం లోపు భర్తీ చేయాలి?

1) 3 నెలలు 2) 6 నెలలు

3) 1 సంవత్సరం 4) రాజ్యాంగంలో దీనికి ప్రత్యేక సమయం పేర్కొనలేదు.

**54.** భాషా ప్రయుక్త రాష్ట్ర భావనను ఆమోదించిన నివేదిక?

1) నెహ్రూ నివేదిక 2) థార్ కమిషన్ 3) క్యాబినెట్ కమిషన్ 4) సైమన్ కమిషన్

**55.** ఫెడరేషన్ అంటే?

1) అధికారాల సంక్రమణ 2) అధికారాల విభజన

3) అధికారాల పంపిణీ 4) అధికారాల సంలీనం

**56.** కిందివాటిలో 42వ సవరణ ద్వారా భారత రాజ్యాంగ ప్రవేశికలో చేర్చిన మాటలు ఏవి?

1) సామ్యవాద – ప్రజాస్వామ్య 2) లౌకిక – సామ్యవాద

3) లౌకిక – ప్రజాస్వామ్య 4) ప్రజాస్వామ్య – సార్వభౌమ

**57.** భారత్‌లో సమయం మధ్యాహ్నం 3 గంటలు అయినప్పుడు లండన్‌లో సమయం ఎంత?

1) 8.03 am 2) 8.30 pm 3) 9.30 am 4) 9.30 pm

**58.** కిందివాటిలో భారతదేశంలో అత్యధిక రాష్ట్రాలతో సరిహద్దు ఉన్న దేశం ఏది?

1) నేపాల్ 2) పాకిస్థాన్ 3) మయన్మార్ 4) భూటాన్

www.eenadupratibha.net

**59.** వేసవి కాలంలో ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశానికి వెళ్లే కొద్దీ ఉష్ణోగ్రతలు

1) పెరుగుతాయి 2) తగ్గుతాయి
3) స్థిరంగా ఉంటాయి 4) తగ్గి, పెరుగుతాయి

**60.** కిందివాటిలో కావేరి నదికి ఉపనది ఏది?

1) అరుణావతి 2) హేమావతి 3) ఇంద్రావతి 4) చిత్రావతి

**61.** కిందివాటిలో సూర్య గ్రహానికి సంబంధించి సరికాని అంశం?

1) భూమికి, సూర్యుడికి మధ్య చంద్రుడు రావడం.
2) సూర్యుడికి చంద్రుడికి మధ్య భూమి రావడం.
3) సూర్యగ్రహణం అమావాస్య రోజున మాత్రమే సంభవిస్తుంది.
4) సంపూర్ణ సూర్యగ్రహణం 7 నిమిషాల 40 సెకన్లు ఉంటుంది.

**62.** వాస్కోడిగామా కాలికట్ చేరుకోవడానికి సహాయం చేసింది? (ఈయన గుజరాత్‌కు చెందిన వ్యక్తి)

1) అబ్దుల్ రహమాన్ 2) అబ్దుల్ మజీద్ 3) అబ్దుల్ మహ్మద్ 4) అబ్దుల్ రజాక్

**63.** జైనమత పవిత్ర గ్రంథం అనేది

1) అంగాలు 2) త్రిపీఠకాలు 3) వేదాలు 4) భగవద్గీత

**64.** 'ఏకేశ్వరోపాసకులకు ఒక కానుక' రచయిత ఎవరు?

1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) కేశవ చంద్రసేన్
3) రామమోహన్‌రాయ్ 4) కందుకూరి వీరేశం

**65.** చోళరాజ్య వంశ స్థాపకుడు

1) రెండో తైలపుడు 2) బిల్లముడు 3) విజయాలయుడు 4) వాసుదేవుడు

**66.** 'హిందుస్థాన్ రిపబ్లికన్' సైన్యాన్ని రూపొందించింది?

1) సుభాష్ చంద్రబోస్ 2) ఆజాద్ చంద్రశేఖర్
3) సూర్యసేన్ 4) ఎవరూ కాదు

**67.** పదో పంచవర్ష ప్రణాళిక కాలం?

1) 2002 – 07 2) 2002 – 08 3) 1997 – 2002 4) 2002 – 05

**68.** కిందివాటిలో రిజర్వ్ బ్యాంక్ విధి కానిది

1) డిపాజిట్ల సేకరణ 2) ద్రవ్యపరపతి నియంత్రణ
3) బ్యాంకులకు బ్యాంకు 4) ప్రభుత్వానికి బ్యాంకు

**69.** 'దాల్లి రాజ్‌హర' అనే గనులు దేనికి ప్రసిద్ధి?

1) బొగ్గు గనులు 2) ముడి ఇనుము
3) రాగి ఉత్పత్తి గనులు 4) ఏదీకాదు

**70.** కిందివాటిలో ఏది మౌలిక పరిశ్రమ?

1) ఇనుము, ఉక్కు 2) జనపనార పరిశ్రమ
3) ఆటోమొబైల్స్ పరిశ్రమ 4) సిమెంట్ పరిశ్రమ

**71.** ఒక వాహకం పొడవు, మధ్యచ్ఛేద వైశాల్యాలను రెట్టింపు చేసినప్పుడు దాని నిరోధం?

1) మారదు 2) రెట్టింపు అవుతుంది 3) సగం అవుతుంది 4) నాలుగురెట్లు అవుతుంది

**72.** ప్రయాణిస్తున్న రైలులో కూర్చున్న వ్యక్తికి ఉండే శక్తి

1) గతిశక్తి 2) స్థితిశక్తి 3) యాంత్రికశక్తి 4) సున్నా

**73.** కిందివాటిలో మూలకం ఏది?

1) రూబీ 2) సఫైర్ 3) ఎమరాల్డ్ 4) వజ్రం

**74.** ఒక వ్యక్తి 75 సెం.మీ. కంటే తక్కువ దూరం ఉన్న వస్తువులను స్పష్టంగా చూడలేకపోతే ఆ లోపం?

1) ఆస్టిగ్మాటిజమ్ 2) వర్ణాంధత్వం 3) మయోపియా 4) హైపర్ మెట్రోపియా

**75.** ఫెర్రిక్ ఆక్సైడ్‌లో 'ఇనుము' వేలన్సీ ఎంత?

1) +3 2) +2 3) –2 4) –3

**76.** కిందివాటిలో కఠిన జలంలో ఉండేది?

1) కాల్షియం 2) అల్యూమినియం 3) సోడియం 4) క్లోరిన్

**77.** కిందివాటిలో అల్యూమినియం ఖనిజం ఏది?

1) డయాస్పోరమ్ 2) కోరండం 3) బాక్సైట్ 4) అన్నీ

**78.** న్యూటన్/ kg అనేది దేనికి ప్రమాణం?

1) త్వరణం 2) బలం 3) శక్తి 4) పని

**79.** సాంద్రీకరణం అంటే?

1) నీటి ఆవిరి నీరుగా మారడం 2) నీరు నీటి ఆవిరిగా మారడం

3) మంచు నీరుగా మారడం 4) నీరు మంచుగా మారడం

**80.** ఒక వస్తువు వేగాన్ని 50% తగ్గించినప్పుడు దాని గతిశక్తిలోని తగ్గుదల శాతం?

1) 25% 2) 50% 3) 78% 4) 100%

**81.** మానవుడు మొదటిసారిగా ఉపయోగించిన మిశ్రమం లోహం ఏది?

1) ఇత్తడి 2) రాగి 3) కంచు 4) ఇనుము

**82.** హైడ్రోజన్ పరమాణువు కలిగి ఉన్నది?

1) ఒక ఎలక్ట్రాన్, రెండు ప్రోటాన్లు మాత్రమే

2) ఒక ఎలక్ట్రాన్, ఒక ప్రోటాన్ మాత్రమే

3) ఒక ప్రోటాన్, ఒక న్యూట్రాన్ మాత్రమే

4) ఒక న్యూట్రాన్ మాత్రమే

**83.** కిందివాటిలో ఏది విద్యుత్ వాహకం?

1) గ్రాఫైట్ 2) గ్రాఫీన్ 3) నానోట్యూబ్ 4) అన్నీ

**84.** కిరోసిన్, టర్పంటైన్, నీరు వక్రీభవన గుణకాలు వరసగా 1.44, 1.47, 1.33 అయితే కాంతి ఎందులో ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంది?

1) కిరోసిన్ 2) టర్పంటైన్ 3) నీరు 4) అన్నింటిలో సమానం

**85.** మల్టీ మీటర్ కలిగి ఉండేది?

1) ఓల్ట్ మీటర్, కరెంట్ మీటర్

2) ఓల్ట్ మీటర్, ఓమ్ మీటర్

3) కరెంట్ మీటర్, ఓమ్ మీటర్

4) ఓల్ట్ మీటర్, కరెంట్ మీటర్, ఓమ్ మీటర్

**86.** గాజుపై అక్షరాలు రాయడానికి ఉపయోగించే ఆమ్లం?

1) హైడ్రోక్లోరికామ్లం 2) సల్ఫ్యూరిక్ ఆమ్లం 3) నత్రికామ్లం 4) ఏదీకాదు

**87.** వెన్నుపాము అడ్డుకోతను పరిశీలిస్తే ఏ ఆకారంలో ఉంటుంది?

1) U 2) C 3) L 4) H

**88.** పియూష గ్రంథి స్రవించే హార్మోన్‌లు ఏవి?

1) పెరుగుదల హార్మోన్, థైరాక్సిన్, పారాథార్మోన్

2) పెరుగుదల హార్మోన్, ఎడ్రినలిన్, కార్టిసాల్

3) పెరుగుదల హార్మోన్, ఇన్సులిన్, గ్లూకగాన్

4) పెరుగుదల హార్మోన్, ప్రోలాక్టిన్, ఆక్సిటోసిన్

**89.** 1983లో ల్యూర్ మాంటగ్నెయిర్ HIV ఉనికిని ఎక్కడ కనుక్కున్నారు?

1) అమెరికా 2) బ్రిటన్ 3) పారిస్ 4) జర్మనీ

**90.** 'క్వాషియార్కర్' అంటే?

1) రోగ నిరోధకత లేని శిశువు 2) అభివృద్ధి చెందిన శిశువు

3) అవశేష అవయవాలతో పుట్టిన శిశువు 4) నిర్లక్ష్యం చేసిన శిశువు

**91.** కేంద్రకామ్లాల సంశ్లేషణలో కింది ఏ విటమిన్ తోడ్పడుతుంది?

1) ఆస్కార్బిక్ ఆమ్లం 2) పాంటోథెనిక్ ఆమ్లం

3) సయనకోబాలమైన్ 4) ఫోలికామ్లం

**92.** రక్త ప్రసరణపై పరిశోధనల కోసం గబ్బిలం రెక్కలపై పరిశోధన చేసినవారు?

1) విలియం హార్వే 2) లాండ్ స్టీనర్ 3) మాల్ఫీజీ 4) వీనర్

**93.** నెమలికి ఇష్టమైన ఆహారం?

1) బల్లులు 2) పురుగులు 3) పాములు 4) కీటకాలు

**94.** మొక్కల్లో పత్ర రంధ్రాలు తెరుచుకోవడానికి తోడ్పడే హార్మోన్?

1) ఆక్సిన్ 2) సైటోకైనిన్ 3) 1, 2 4) జిబ్బరెల్లిన్

**95.** దగ్గడం, తుమ్మడం లాంటి చర్యలు ఏ మెదడు అధీనంలో ఉంటాయి?

1) సెరిబ్రం 2) సెరిబెల్లమ్

3) మెడుల్లా అబ్లాంగేటా 4) ద్వారగోర్ధం

**96.** మన దేశంలో మొదటిసారిగా మూత్రపిండ మార్పిడి ఎక్కడ జరిగింది?

1) ముంబయి 2) న్యూదిల్లీ 3) బెంగళూరు 4) హైదరాబాద్

**97.** కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశ స్థానం?

1) 1 2) 2 3) 3 4) 4

**98.** 'స్కోపోలమైన్' అనే ఆల్కలాయిడ్ కింది ఏ మొక్క నుంచి లభిస్తుంది?

1) ఉసిరి 2) నిమ్మ 3) ఉమ్మెత్త 4) తులసి

**99.** 'కాటర్‌పిల్లర్' దేని లార్వా?

1) పట్టు పురుగులు 2) తేనెటీగ 3) తేలు 4) ఈగ

**100.** కిందివాటిలో వైరస్ వల్ల సంక్రమించని వ్యాధి?

1) టైఫాయిడ్ 2) పోలియో 3) ఆటలమ్మ 4) స్మాల్‌పాక్స్

## KEY

1-3; 2-3; 3-3; 4-3; 5-1; 6-2; 7-3; 8-3; 9-3; 10-1; 11-2; 12-1; 13-3; 14-3; 15-2; 16-2; 17-2; 18-1; 19-2; 20-2; 21-1; 22-3; 23-3; 24-4; 25-1; 26-4; 27-3; 28-2; 29-2; 30-3; 31-2; 32-4; 33-4; 34-3; 35-4; 36-3; 37-2; 38-2; 39-2; 40-1; 41-3; 42-3; 43-3; 44-2; 45-3; 46-3; 47-1; 48-4; 49-3; 50-3; 51-3; 52-4; 53-4; 54-1; 55-2; 56-2; 57-3; 58-1; 59-2; 60-2; 61-2; 62-2; 63-1; 64-3; 65-3; 66-3; 67-1; 68-1; 69-2; 70-1; 71-1; 72-3; 73-4; 74-4; 75-1; 76-1; 77-4; 78-1; 79-1; 80-3; 81-3; 82-2; 83-4; 84-3; 85-4; 86-4; 87-4; 88-4; 89-3; 90-2; 91-4; 92-3; 93-3; 94-2; 95-3; 96-1; 97-3; 98-3; 99-1; 100-1.

**(తిరుపతి శ్రీప్రజ్ఞ స్టడీ సర్కిల్ నిపుణుల బృందం ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని రూపొందించింది)**

www.eenadupratibha.net